

# ప్రేమ ఖరీదు

కప్పగంతుల మల్లికార్జునరావు

వెంకట రమణమూర్తి అందగాడు. తెలివి గలవాడు. మంచివాడు కూడా. అయితే అతని నుంచి స్వల్ప ప్రయోజనాలని ఆశించిన మిత్రులు చిన్నతనం నుంచీ అతని అందాన్ని అతిశయోక్తులతో పొగిడేరు. దాంతో తను నల కూబరుడినన్న ఆహంకారం, గర్వం అతనిలో ఏర్పడ్డాయి. అతిశయాలను ప్రదర్శించటం నేర్చుకొన్నాడు.

ఎంతటి అంద గత్తెల్ని కన్నెత్తి చూడడు. ప్రేమ చేష్టలు చేయడు. అవన్నీ 'పిచ్చిపనులు' అని అతని విశ్వాసం. ఆడపిల్లే పలకరించిన బిగుసుకుపోయి మాట్లాడేవాడు.

ఆడవాళ్ళంతా తన అందాన్ని చూచి వెర్రెత్తి పోతున్నారని, పెళ్ళిచేసుకోవాలని ఆ రాట వడి పోతున్నారని మనసులో అనుకొని గర్వించే వాడు.

'మీకోసం నా మనసు, శరీరం దహించుకు పోతున్నది. మీరేనా సర్వస్వం. మీరు నన్ను కాదంటే వురేసుకు చనిపోతా' అని అడపిల్ల అంతా తనతో అనాలని అతని ఆరాటం. అలా ఎందరిచేతో ఆడిగించుకొని, అందర్నీ తిరస్క రించి, చివరికి కులం. గుణం, అందం తెలివి, డబ్బు హోదావున్న. వో అపరంజి బొమ్మను ఎరీచుకొని కనికరించటంలో ఎంత థ్రిల్' వుంది ?

పెళ్ళి యీడు వచ్చేసరికి యీ విచిత్ర మన స్తత్వం అతనిలో పాతుకుపోయింది. అయితే ఏ ఆడపిల్లా అతడిని ప్రేమించానని అనలేదు. పెళ్ళి చేసుకోమని ప్రాధేయపడలేదు కనీసం వొక్క ప్రేమలేఖ అయినా రాయలేదెవరూ !

రమణమూర్తికి మనసులో నిరాశ, దిగులు పట్టుకొంది. పైకి వాటిని ప్రకటిస్తే వోడి పోయి నట్లేగా ? 'యీగో' దెబ్బ తినదూ ? అందు కని కొత్త ధోరణిలో మాట్లాడటం అలవర్చు కొన్నాడు

'తెలుగు దేశంలో ఆడపిల్లలు వొట్టి వాజమ్మలోయ్. పదహారేళ్ళకే మానసికంగా ముసలమ్మ లయిపోతారు. తలవంచుకొని తల్లి దండ్రులు చెప్పిన వారిచేత తాళి కట్టించు కొం టారు. పూర్ ఫెలోస్ ! ప్రేమంటే ఏమిటో తెల్సుకోకుండానే పిల్లల్ని కనిపారేస్తారు. అదే బెంగాలీ ఆడపిల్లల్ని చూడు. అమెరికాపిల్లల్ని చూడు. బెస్ట్ గాల్స్ నన్నడిగితే ఆఖరికి మన తెలుగు పిల్లలకన్నా తమిళ పిల్లలు నయం'

తనకి లేనిదాన్ని యితరులు ఎవరిలోనో లేదనుకోటంలో తృప్తి మానసికమైన వోదార్పు వుంటుంది. కొంత 'కాంపెన్ సేట్' అయి పోతుంది—మానసికంగా. కానీ శరీరావసరాలు పూరుకొంటాయా ? అల్లరి పెట్టవూ ?

తల్లిదండ్రుల బలవంతంమీద పెళ్ళిచూపులు చూచాడు. తలవంచుకు కూర్చున్న ఆడపిల్లల్ని చూడగానే 'యీగో కాంప్లెక్సు' ఆవహించేది. పెళ్ళి కూతుర్లను గుమాస్తా వుద్యోగానికివచ్చిన అభ్యర్థులుగా భావించి ఆఫీసరై ఇంటర్వ్యూలు జరిపేవాడు. ఆ యింటర్వ్యూలలో అతనికి భార్య కాదగ్గ 'అర్హతను' వొక్కరూ సంపా దించుకోలేకపోయారు.

ఫలితంగా తోటివాళ్ళకు పెళ్ళిళ్ళయిపోయినా రమణమూర్తి మాత్రం 'ఘోటక బ్రహ్మచారి' గానే మిగిలిపోయాడు.

'యింత అతిశయం పనికిరాదురా అబ్బిగా. యితరులని నువ్వెలా పరీక్షిస్తున్నావో అలాగే ఎదుటి వాళ్ళూ నిన్ను పరీక్షిస్తున్నారని గుర్తుం చుకో. ఆడపిల్లలు అడవిలో చెట్టుకు కాసేరనా నీ వుద్దేశ్యం ? యిలా పిచ్చివేషాలు వేస్తే 'ముదురు బెండకాయల్ని' ఏరిపారేసినట్లు ఆడ పిల్లలు నిన్ను ఏరిపారేస్తారు. తెల్సా !'

పెద్దవాళ్ళు అలా అన్నాక రమణమూర్తి 'యీగో' గాయపడింది. పట్టుదల మరింత పెరిగింది.

అల్లా టప్పా పిల్లల్ని చేసుకొంటాడాతను ! పెళ్ళి చూపులకు పోతే అచ్చెమ్మలూ బుచ్చ మ్మలూ పిచ్చమ్మలే ఎదురవుతారు. అసలు తను తెలుగు పిల్లనే చేసుకోవాలని రూలేంటి ? ఏ బెంగాలీపిల్లో. పంజాబీపిల్లో తనని చూచిందంటే అమాంతం 'లౌ' చేసి పారెయ్యదూ ? అలా 'లౌ' చేసిన అమ్మాయినే చేసుకొంటాడు తను.


అలా నిర్ణయించుకొన్నాక వ్యాపార నిమి త్తం రమణమూర్తి స్వయంగా టూర్లు తిరగ టం ప్రారంభించాడు !

* * *

ఓ ప్రముఖ సంస్థ నుంచి ఏజన్సీ సంపా దించటానికి స్వయంగా కలకత్తా వెళ్తున్నానని చెప్పినా రమణమూర్తి టూర్ ప్రోగ్రాంలో కన్యాన్వేషణకూడా వో భాగం. 'కలకత్తాలో వో బెంగాలీ పిల్లను 'పట్టి' పెళ్ళి చేసేసుకొని యింటికి తీసుకొస్తే ఎంత గొప్పగా వుం టుంది ? తనని తక్కువగా అంచనా వేసే వాళ్ళు ఆశ్చర్యంతో చావరూ ?

చిన్నప్పుడు బెంగాలీ సాహిత్యాన్ని కాస్తంత

**లేచి సీట్ ఆఫర్ చెయ్యాలన్నంత ప్రేమ కలిగింది రమణమూర్తికి అంతలో రమణమూర్తి పక్కన కూర్చున్న ముసలాయన లేచి సీట్ ఆఫర్ చేసేడు ఎంత అదృష్టం ? కళ్యాణ ఘడియ వస్తే అన్నీ అలా కల్సివస్తాయి అనుకొన్నాడు. అమె రమణమూర్తి పక్కన కూర్చుంటూ చూసింది...**



చచిపదవా అతనికి బెంగాలి ఆడ పిల్లలంటే ప్రత్యేకమైన అభిమానం, ఆకర్షణ వున్నాయి.

హౌరా స్టేషన్లో నేల యీనినట్లున్న జనాన్ని తప్పించుకొని బయట పడటం, గంట సేపు క్యూలో నిలబడి టేక్సీ సంపాదించటం, బెంగాలీభాష రాకుండానే చిన్న చిన్న అవస రాల్ని తీర్చుకోవటం—

యివన్నీ ఒక ఎత్తు, ఏజన్సీ సంపాదించ టం వొక ఎత్తు పెద్ద పోటీవున్న ఆ ఏజన్సీని సంపాదించాడంటే అది రమణమూర్తి ప్రజ్ఞే!

'అంత పెద్ద పోటీలో ఏజన్సీ సంపాదించ గలిగిన తనకు వో బెంగాలీ ఆడపిల్లను ఆక ర్షించటం వో లెక్కా జమా?' అనుకొని బిజి నెస్సు వ్యవహారం అంతా పూర్తయాక భార్యా న్వేషణకు రెండు రోజులు కేటాయించాడు.

వ్యాపార నిమిత్తం బస్సుల్లో తిరిగితేనష్టం. ప్రేమ నిమిత్తం కార్లలో తిరగటం ఫూలిష్. మిడిల్‌క్లాస్ బ్యూటీలన్నీ బస్సుల్లో ట్రాముల్లోనే గదా కన్పించేది?

నేషనల్ మ్యూజియంలో బెంగాలీ ఆడ పిల్లలు ఎక్కడుంటే అక్కడి కెళ్ళేడు. బిర్లా ప్లేనటోరియంలో నలుగురు అప్సరసల్లాంటి అడపిల్లల పక్క సీటులోనే కూర్చున్నాడు. వాళ్ళు మాట్లాడేరు కూడా బేలూరు మఠంలో 'బ్యూటీ'ని గురించి వో ఆడపిల్లల గుంపుకు వుపన్యాసం యిచ్చాడు కూడా. గంగలోస్నానం చేసి, రవికల్లేకుండా లింగాలపై గంగోదకాన్ని పోస్తున్న చాలా మంది విలేజ్ బ్యూటీస్‌ని దక్షిణేశ్వర్‌లో ఆకర్షించే ప్రయత్నం చేసేడు.

బస్సు స్టాపుల్లో, ట్రాముల్లో, సినిమా థియే టర్ల వద్ద క్యూలలో అందానికి లోటా? ఆడ పిల్లలకి కొరతా?

అయితేరమణమూర్తి ఆశించిన 'రెస్పాన్స్' ఎవరినుంచి రాలేదు. 'కొంపతీసి స్వాతంత్రం వచ్చాక బెంగాలీ ఆడపిల్లలు అస్వతంత్రులయి పోలేదుకదా! తెలుగు అడపిల్లల్ని అనుకరించ టం లేదు కదా!' అన్న అనుమానం కూడా వచ్చింది.

చివరి ప్రయత్నంగా రెండోరోజు సాయం కాలం కాళీ ఘాట్‌కు బయల్దేరేడు.

ట్రాములో కాళీ గంజ్‌కు టిక్కెట్టు వెల పావలా. ప్రయాణకాలం గంట! ట్యూబ్ రైల్వే నిర్మాణపు పనివల్ల ట్రాముచుట్టు తిరిగి పోతున్నది.

ఎంత లాభం? అనుభవాలకి, అన్వేషణకి గొప్ప అవకాశం!

తొమ్మిదో నెలవచ్చిన గర్భిణీ స్త్రీ కడుపులా వుంది ట్రాము. అయినా రమణమూర్తి మెల్లగా సీటు సంపాదించాడు.

ఎక్కే నక్షత్రాలు! దిగే నక్షత్రాలు! తళుక్కుమని మెరిసి క్షణంలో మాయమవు తున్నాయి! ఏమా స్త్రీల చొరవ? చాకచక్యం?

ఆడవాళ్ళు ఎక్కగానే మగవాళ్ళు లేచి సీటు

ఫర్ చేస్తున్నారు. రమణమూర్తి అలా చేయలేదు. ఆడదాని ముందు నిల్చోటమా ? ఇన్సల్ట్.

పైగా, పింగ్ పాంగ్ బంతిలా చైనా నాయకుల రాజకీయాల్లా ఎక్కే పేసెంజర్స్. దిగే పేసెంజర్స్. ఎందరికని మర్యాదలు చెయ్యటం ?

ఏదో స్టాపులో పదిమంది పురుషుల మధ్యలో నక్షత్రం వయ్యారంగా ఎక్కింది. రమణమూర్తి కళ్ళు జిగేల్మన్నాయి !

బెంగాలీ ఆడపిల్లా ఆమె ! కాదు. ఆ అందం లావణ్యం-వర్చస్సు-అన్నిటినీమించి ఆ అలంకరణ-ఇరవై వొకటో శతాబ్దపు నాగరిక స్త్రీకి నమూనా కాదుగదా ? లేక పురాణ కధల్లో అప్సరస—

మధ్య పాపిటిలో సింధూరంలేదు. కనుక పెళ్ళి కానట్లే లెక్క. అమ్మయ్య !

లేచి సీట్ ఆఫర్ చెయ్యాలన్నంత ప్రేమ కలిగింది రమణమూర్తికి. అంతలో రమణమూర్తి పక్కన కూర్చున్న ముసలాయన లేచి సీట్ ఆఫర్ చేసేడు. ఎంత అదృష్టం ? కళ్యాణ ఘడియ వస్తే అన్నీ అలా కల్సివస్తాయి అనుకొన్నాడు.

ఆమె రమణమూర్తి పక్కన కూర్చుంటూ అతనివైపు చూచింది. పెదవులు సుకుమారంగా కదిలించి మెల్లగా నవ్వింది. అది నవ్వా ? పూలజల్లా ?

తలవంచుకొని ఏదో ఆలోచనలో వున్నట్లు కూర్చున్నదామె. ట్రాము కుదుపులకు ఆమె శరీరం అప్పుడప్పుడూ అతని శరీరాన్ని సున్నితంగా స్పృశిస్తోంది. ఏదో విద్యుత్తు ఆమె దేహంనుంచి అతని రక్తంలోకి ప్రవహిస్తోంది.

ఆమె నలాగే హృదయానికి హత్తుకొంటే ?

భావనా మాత్రంగానే అతని శరీరం గగుర్పొడిచింది !

ఉన్నట్లుండి ఏదో స్టాపుదగ్గర దిగటానికి ఎక్కువమంది జనం లేచారు.

"కాళీగంజ్ వెళ్ళిపోలేదుకదా?" ఆమెను ఇంగ్లీషులో అడిగేడు.

"లేదు. మీరు కాళీగంజ్ వెళ్ళాలా? నేనూ అక్కడే దిగుతాను" ఆమె ఇంగ్లీషులోనే సమాధానం యిచ్చింది. ఇంగ్లీషు మాట్లాడుతున్న ఆమెను చూస్తుంటే అతనికి ముచ్చట వేసింది. అమాంతం ముద్దు పెట్టుకోబుద్దేసింది కూడా. కానీ పూర్ ఇండియా, ప్చ్!

కాళీగంజ్లో ఆమెవెంట అతనూ దిగేడు మార్గం అడిగే మిషతో మళ్ళీ మాట కలిపేడు.

ఆమె నవ్వి, తనవెంట రమ్మన్నట్లు సౌంజ్ఞ చేసింది. ఆమెవెంట నడుస్తూ అడగకుండానే అతను తన వివరాలని గొప్పగా చెప్పుకున్నాడు. ఆమె పూలు పండ్లు కొనబోతుంటే, పర్సు తెరిచి తనే డబ్బిచ్చాడు.


కలకత్తా కాళీమాతను రమణమూర్తి ఏం చూచాడో? కానీ ప్రక్కనే కళ్ళు మూసుకుని మాతను ప్రార్థించే ఆమె అందాన్ని మాత్రం తనివితీరా చూచాడు. తన భార్య అయినట్లే పరవశించిపోయాడు!


"మీ పేరు తెల్సుకోవచ్చా?"

"మిస్ అమలా ఛటర్జీ. యమ్మే ఫైనల్"

కాపీ

—మల్లిక్



## పళ్ళ తొక్కలు

పై వాటాలో వుంటాడు పైడయ్య.
కింద వాటాలో వుంటాడు కాంతయ్య.

"ఏమండీ ! మీరు రోజూ తినేసిన పళ్ళ తొక్కలు మా ఇంటి ముందు పడెయ్యడం ఏమన్నా బాగుందా?" అడిగాడు కాంతయ్య కోపంగా.

"భలేవాడివయ్యా ! తొక్కలు వుంచుకుని పళ్ళు మీ ఇంటిముందు పడెయటానికి నాకేమైనా పిచ్చిపట్టిందనుకొన్నావా?" అనేశాడు పైడయ్య.

-యు.ఎస్. రామారావు(హైద్రాబాద్)

ట్రాము ఎక్కాల్సిన చోటుకు చేరేరిద్దరూ. రమణమూర్తి ధైర్యం తెచ్చుకున్నాడు.

"అరగంట పరిచయంలో మిమ్మల్ని ఒకటి అడుగుతాను అన్యధా భావించరుకదా?"

"ఉహుఁ అడగండి"

"మిమ్మల్ని ప్రేమించాను. పెళ్ళి చేసుకొంటాను-అని నేనంటే మీరేమంటారు ?"

"కాళీమాత అద్భుత శక్తులు గలది అంటాను"

"అమలా"

ఆమె మౌనంగా హేండ్బాగ్లోనుంచి వో విజిటింగ్ కార్డుతీసి యిచ్చింది. తెలుగు పిల్లలకు యీ 'డేష్' చస్తే వస్తుందా ?

"మా నాన్నగారిని కల్సి మాట్లాడండి. ఐ లైక్ యూ"

ట్రాములో యీతడవయిద్దరి శరీరాలు ఏకమయ్యాయి. రెండు స్టాపులు పోయాక జనం రద్దీ ఎక్కువయింది. ఒకమ్మాయి వచ్చి రమణమూర్తికి మరోపక్కన కూర్చుంది.

కానీ రమణ దృష్టంతా అమలమీదే. ఆమె అతడిని ఆఫీసర్లా ఎన్నో ప్రశ్నలు వేసింది. కన్ఫరమ్డ్ నిరుద్యోగిలా వోపిగ్గా సమాధానాలిచ్చాడు అతను. ఆమెతో మాట్లాడుతూ ప్రపంచాన్నే మర్చిపోయాడు. ట్రాములో తోపిడీకూడా అతనికి ఆనందాన్నే యిచ్చింది.

"పోనీ యీరాత్రే మీ నాన్నగారితో మాట్లాడితే ?"



### ఉచితం

"మల్లెపూలు తీసుకోండి సార్! చాలా చౌకగా వున్నాయి" అన్నాడు పూలమ్మేవాడు రాజారావుతో.

"నాకు పెళ్ళికాలేదయ్యా" అన్నాడురాజా రావు

"పోనీ మీ ప్రియురాలికోసమైనా...."

'నేనెవర్నీ ప్రేమించలేదు' విసుగ్గాఅన్నాడు రాజారావు.

"మీ అదృష్టాన్ని పరీక్షించుకోండి పువ్వు లతో పాటు ఓ లాటరీ టిక్కెట్ ఉచితం" అన్నాడు పూలవాడు.

—ఎ. అనూరాధ (రాజమండ్రి)

"మాట్లాడి? రేపే పెళ్ళి చేసుకొని మీవూరు తీసుకెళ్తారా? వద్దు రేపురండి. ప్లీజ్.

ఆమె 'టాటా' చెప్తూ ట్రాము దిగి పోయింది. పక్కకు చూశాడు. యిటుపక్కన కూర్చున్న అమ్మాయి ఎప్పుడుదిగిపోయిందో?

సప్తసముద్రాల అవతల, పాతాళగృహంలో పాములమధ్య నున్న సర్పరాజు పడగనుంచి మణిని తీసుకువచ్చిన రాజకుమారుడులా రూముకొచ్చాడు. బట్టలు విప్పుతూ జేబు తడి మేడు!

గుండె గుభేలుమంది! పర్సు.... పర్సేదీ? ఎక్కడికిపోయింది?

ఆలయంలోనుంచి వస్తూకూడా డబ్బుతో పనిబడి పర్సుతీసేడు. అంటే అప్పటి వరకు వున్నట్టేలెక్క. ఆ తర్వాత.... ఆ తర్వాత.... ట్రాములో....

మధ్యలో ఎక్కిన అమ్మాయి.... అమల.... యిద్దర్లో ఎవరు? లేక కొంపతీసి....

బట్టలు వేసుకొని అమల యిచ్చిన చిరు నామానుపట్టుకొని బయల్దేరేడు.

'భరత్ భూషణ్ ఛటర్జీ' సర్కిల్ ఇన్ స్పెక్టర్'

కాలింగ్‌బెల్లు శబ్దానికి ఆయనే దర్శన మిచ్చాడు.

'అమలా ఛటర్జీ ఫ్రెండ్‌నండీ. ఆమెను కొంచెం పిలుస్తారా?'

ఛటర్జీ రమణమూర్తిని పరిశీలనగా చూస్తూ 'అమలా' అని కేక వేసేడు. అమల వచ్చింది.

కానీ యీ అమల ఎవరు? అడ్రస్ పొర పాటు పడలేదుగదా!

'పర్సులో డబ్బెంత వుందేమిటి?'

రమణమూర్తికి చెంపమీద ఛెళ్ళున కొట్టి నట్లయింది. 'నాలుగువేలు' అన్నాడు తల వంచుకొని.

'నాలుగు వేల రూపాయలు జేబులోపెట్టు కొని బస్సుల్లో, టాక్సీముల్లో ప్రేమకలాపాలు సాగిస్తారుటయ్యా? ఏ వూరు మనది?'

అవమానం! అయినా ఆశకదా? అంచేత సర్వం చెప్పేడు.

'అంతపెద్ద ఆంధ్రప్రదేశ్‌లో ప్రేమించి పెళ్ళి చేసుకోవటానికి ఆడపిల్లలేకరువయ్యారా? కలకత్తాకు వచ్చి రోడ్లమీద భార్యను వెతు క్కోవాల్సిన కర్మేమిటి నీకు? పైగా బిజినెస్ మేన్‌నంటున్నావ్? దూరపు కొండలు నునుపు తత్వం. అంతేనా? నీ జబ్బుకు ఆ అమల గొప్ప టానిక్ యిచ్చిందిగా? యికనైనా యింటికెళ్ళి బుద్ధిగా పెళ్ళిచేసుకో. పో. నీ ప్రేమ ఖరీదు నాలుగు వేలు. తెల్సిందా?'

'కానీ....ఆఅమల?'

"నువ్వు ప్రేమించిన అమల కేడీ నెంబర్ వన్. గొప్ప గ్యాంగు లీడరు. బస్సుల్లో, రైళ్ళలో, ట్రాముల్లో ఆమె నీలాంటి వాళ్ళను ఎందరినో ప్రేమించింది. యిలా ఎన్నో నాట కాలు ఆడింది. రిపోర్టిచ్చి వెళ్ళు. నీ డబ్బు నీకు చేరే ప్రయత్నం చేస్తా. కానీ యిలాంటి పిచ్చి వేషాలు ఎప్పుడూ వేయనని రిపోర్టులో వ్రాయాలి'

గర్వాన్ని, అతిశయాన్ని మానసిక వ్యాధిని కలకత్తాలోనే వదిలేశాడు రమణమూర్తి. అప్పులుచేసి తిప్పలుపడి కొంప చేరేడు. తల్లి దండ్రులు కుదిరించిన పిల్లను కళ్ళు మూసు కొని పెళ్ళి చేసుకొన్నాడు. పిల్లల్ని కంటూ సుఖంగా వున్నాడు.

మిగతా కథ కలకత్తాలోనే వుండిపోయింది!

❋


హస్తప్రయోగములు • నపుంసకత్వము

సెక్సు హాస్పటల్



దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రదించండి

డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D. F.N.E.U (CEYLON) R.M.P.

సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స

VTS Phone No. 63753



ఆత్మ రక్షణ

(లైసెన్సు అవసరం లేదు)

దొంగలు, క్రూరజంతువుల బారినుండి రక్షణకు, వినోదానికి ఫోల్డింగ్ 50 షాట్సు ఆటోమేటిక్ మోడల్ పిస్టలు. పెద్ద శబ్దంతో మంటలను వెదజల్లు తుంది.




నలుపురంగు. ధర రు. 66/-. లెదరు కేసు, 200 షాట్లు ఉచితం. పోస్టేజీ రు. 8-50 లు అదనం. వంద అదనపు షాట్ల ఖరీదు రు. 5-లు. మీ చిరునామాను హిందీ లేదా ఇంగ్లీషులో వ్రాయండి.

V.I.P. SALES (ABW)
ALIGARH - 16 (U.P.)





**Get rid of unwanted hair permanently by electrolysis**

You may even want a beautiful facial, make-up, or treatment for pimples with the latest scientific techniques. To get rid of your problems and look beautiful, just contact :

**Mrs. Kaisha Sawhney,**
A. G. B. Th. (London),
CASA-ROSA, 8-2-595/1, Road No. 10, Banjara Hills, (Near Shivshivani School), Hyderabad-500034. Phone 224689